PSBCS BYELAWS

# గొఱ్ఱెల పెంపకం దారుల ప్రాథమిక సహకార సంఘం లి.,

రిజిష్టరు నెం.

1. సంఘము నెంబరు, పేరు.
   చిరునామా

2. రిజిస్ట్రేషన్ అయిన తేది :

3. సంఘం పని ప్రారంభించిన తేది :

4. ఏయే సంఘములకు ఏయే తేదీలలో
   అనుబంధం చేయబడినది.

5. సంఘ వ్యావహారిక విస్తీర్ణము

# (ఎన్‌బ్లాక్ అమెండ్‌మెంట్స్)

## గొర్రెల పెంపకం దారుల ప్రాథమిక సహకార సంఘము లిమిటెడ్

రిజిష్టరు నెం. ..........................

☆☆☆☆

1. సంఘము పేరు చిరునామా :

..................................................గొర్రెల పెంపకం దారుల సహకార సంఘము లిమిటెడ్ నెం........................ సహకార సంఘముగా 1964 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల చట్టము క్రింద రిజిష్టరు చేయబడినది. దీని చిరునామా..............................గ్రామము..............................

పోస్టు.............................. మండలము..............................
జిల్లా.............................................................. అయియున్నది. దీని కార్యకలాపములు.............................. గ్రామ పంచాయితికి లేదా రెవెన్యూ గ్రామమునకు పరిమితమై యుండవలెను. ఒక గ్రామ పంచాయితి లేదా ఒక రెవెన్యూ గ్రామమునకు ఒకే సంఘము ఉండవలెను.

ఈ బైలాలో "రిజిష్ట్రారు" అని వాడబడుచున్న పదమునకు అర్థము ఆంధ్ర ప్రదేశ్ సహకార సంఘముల రిజిష్ట్రారు అని కాని, 1964వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల చట్టము 3వ సెక్షను క్రింద రిజిష్ట్రారు అధికారములను వహించు వ్యక్తిగా కాని పరిగణించవలెను.

1ఎ. నిర్వచనములు : సందర్భానుసారముగా ప్రత్యేక అర్థము ధ్వనించని యెడల, ఈ బైలాకు సంబంధించి కొన్ని పదములకు అర్థము ఈ క్రింది విధముగా ఉంటుంది.

ఎ) బైలాస్ : (bye-laws) అనగా తత్కాలమునకు అమలులోనున్న రిజిష్టర్డు బైలాస్ అని అర్థము (నిబంధనావళి)

బి) కమిటీ : సొసైటి యొక్క పాలక వర్గానికి 'కమిటీ' అనే పదం అన్వయిన్తుంది. ఏ పేరుతో పిలువబడినప్పటికీ, సొసైటీ

కార్యకలాపముల నిర్వహణా బాధ్యతగల పాలక వర్గానికి 'కమిటీ' అనే పదం వర్తిస్తుంది.

సి) **సహకార సంవత్సరం :** ఒక సంవత్సరం ఏప్రియల్ 1వ తేది నుండి ఆ తర్వాత సంవత్సరం మార్చి 31వ తేది వరకు గల 12 మాసముల కాలవ్యవధిని సహకార సంవత్సరం అంటారు.

డి) **డివిడెండ్ :** సొసైటీ యొక్క లాభమును బట్టి సభ్యులకు పంచబడిన లాభములోని వాటాను డివిడెండ్ అంటారు. సభ్యుల వాటాధనాన్ని బట్టి (share capital) లాభములో వాటా వుంటుంది.

ఇ) **జనరల్ బాడీ :** సొసైటీ యొక్క సభ్యులందరినీ కలిపి జనరల్ బాడీ అనే పదం వర్తిస్తుంది.

ఎఫ్) **జనరల్ మీటింగ్ :** సొసైటీ సభ్యులందరితో కూడిన సమావేశం.

జి) **ప్రభుత్వం :** ప్రభుత్వం అనగా రాష్ట్ర ప్రభుత్వం అని అర్థం.

హెచ్) **గ్రామపంచాయితీ :** గ్రామపంచాయితీ అనగా ఆంధ్రప్రదేశ్ పంచాయితీ రాజ్ చట్టము, 1994లోని సెక్షన్ 4 క్రింద వ్యవస్థీకరించబడిన గ్రామ పంచాయితీ అని అర్థము.

ఐ) **సభ్యుడు :** సభ్యుడు అనగా ఒక సొసైటీలో సభ్యుడని అర్థము.

జె) **నిర్దేశించబడిన (Prescribed) :** నిర్దేశించబడిన అనగా ఈ చట్ట నిబంధనానుసారం నిర్దేశింపబడిన అని అర్థము.

కె) **రిబేటు (Rebate) :** సొసైటీలోని సభ్యులు సొసైటీతో జరిపిన వ్యాపార స్థాయిని బట్టి (Value of business) సొసైటీ లాభములలో సదరు సభ్యులకు పంచబడిన వాటాను 'రిబేటు' అంటారు.

ఎల్) **రిజిస్ట్రార్ :** సహకార సంఘముల చట్టము 1964లోని సెక్షన్ 3(1) క్రింద నియమించబడిన సహకార సంఘముల రిజిస్ట్రారు అని అర్థము. ఈ చట్టము క్రింద రిజిస్ట్రారుకు గల అధికారములను పూర్తిగా గాని లేక పాక్షికముగాగాని, ఎవరికైనా దాఖలు పరచినట్లయితే, ఆవ్యక్తి కూడా సహకార సంఘముల రిజిస్ట్రారుగానే పరిగణింపబడతారు.

2. **ఉద్దేశ్యములు :**

సంఘ ఉద్దేశ్యములు సభ్యుల ఆర్థిక పరిస్థితులను ఈ క్రింది పద్ధతులలో మెరుగుపరచుటకై ఉద్దేశింపబడినవి.

(i) గొర్రెల పెంపకములో క్రొత్త పద్ధతులను ప్రవేశపెట్టుట.

(ii) గొర్రెల పెంపకమునకు సంబంధించిన సమాచారములను వారి కందించుట.

(iii) వారి గొర్రెల మేతకు యేర్పాటు చేయుట.

(iv) వారికి కావలసిన గొర్రెలను కొనుటగాని, వారి దగ్గర ఉన్న వాటిని అమ్ముటగాని సమిష్టగా జరిపించుట.

(v) విద్యానహాయమును, ముఖ్యంగా గొర్రెల పెంపకమునకు సంబంధించిన విషయములపై అందజేయుట.

(vi) గొర్రెలను కొను నిమిత్తము సభ్యులకు ఆర్థిక సహాయము చేయుట.

(vii) సభ్యులను వారి సన్న జీవాలను ప్రమాదాలు, యితర నష్టాల బారి నుండి సంరక్షించుటకై భీమా మరియు యితర సంరక్షణ సేవలను అందించుట.

3. **సభ్యుల పూచి :**

సభ్యుల పూచి తాము చెల్లించిన వాటాధనమునకు నాలుగు రెట్లుండవలెను.

4. **సంఘ మూల ధనము :**

సంఘ మూలధనము ప్రస్తుతమునకు షేరు ఒక్కింటికి రూ. 50ల చొప్పున 1000 షేర్ల రూపములో రూ.50,000ల వరకు వుండవలెను. షేరు కేటాయించబడిన వెంటనే షేరు ధనమంతయు ఒకేసారి చెల్లించవలెను.

5. **సభ్యత్వమునకు అర్హత :**

18 సంవత్సరముల వయస్సుపైగలిగి, లావాదేవీలు చేయగల అర్హతపొంది, మొదటి బైలాలో ఉదహరింపబడిన హద్దులలో నివసించుచు (5) లేక (6) గొర్రెలు, మేకలనైన కలిగియుండి, గొర్రెల పెంపకము వృత్తిగా కలిగిన యేవ్యక్తి అయినా సభ్యుడుగా చేర్చుకొనబడుటకు అర్హుడైయుండవలెను. అయితే యేవ్యక్తి, సభ్యత్వము తనహక్కుగా అడగకూడదు.

ఈ క్రింది సందర్భములలో మాత్రమే సొసైటీ సభ్యులకు ఓటు హక్కువుంటుంది.

అ. నిర్దేశించబడిన విధముగా కనిష్ట షేర్ కాపిటల్ రూ.50/-లు రిజిష్టార్ ఆఫ్ కో-ఆపరేటివ్ సొసైటీస్ వారి ప్రొసీడింగ్ ఆర్.సి.నెం. 13444/2001/ L2 తేది 04-08-2003 ప్రకారము కలిగియుండవలెను.

ఆ. ఎలెక్షన్ అథారిటి, ఎలెక్షన్ ప్రకటన చేసిన రోజుకు కనీసము వరుసగా 30 రోజుల ముందు, సంఘ సభ్యత్వము పొంది యుండవలెను.

ఇ. నిర్దేశించబడిన కాలములో సొసైటీకి ఏ విధముగాను బకాయి వుండరాదు.

5ఎ **సభ్యత్వమునకు అనర్హత :**

ఏ) సంఘముచేగాని, మరేయితర సంఘముచేగాని, సభ్యత్వము నుండి తొలగింపబడిన వ్యక్తి తిరిగి సభ్యుడుగా చేర్చుకొనబడుటకు, తొలగింపబడిన తేది నుండి సంవత్సరమువరకు అర్హుడుకాదు.

బి) దివాలా తీసినట్లుగా ప్రకటించమని దరఖాస్తు చేసిన వాడున్నూ, దివాలాకోరుగా నిర్ణయింపబడిన వాడున్నూ, సభ్యునిగా చేర్చుకొనుటకు అర్హుడుకాడు. రాజకీయ నేరము కాక అవినీతి నేరమునకు శిక్షింపబడి, అట్టి నేరము రద్దుచేయబడక లేక క్షమింపబడక యున్నవాడు సభ్యత్వమునకు అర్హుడుకాడు. అయితే యీ అనర్హత, శిక్ష అనుభవించి మూడు సంవత్సరములు దాటిన యెడల వర్తించదు.

సి) (i) తనను దివాలా తీసినట్లు ప్రకటించమని దరఖాస్తు చేసిన వ్యక్తి, లేక దివాలా తీసినట్లు ప్రకటింపబడిన వాడు లేక

(ii) పై (బి) క్లాజులో పేర్కొనబడిన నేరమును దేనినైనా చేసిన వ్యక్తి సభ్యునిగా కొనసాగుటకు అర్హుడుకాదు.

(iii) పై 'ఎ' మరియు 'బి' క్లాజు ప్రకారము సభ్యత్వమును కోల్పోయిన వ్యక్తిని అప్పీలులో శిక్ష రద్దు అయినప్పుడుగాని, రివిజన్ అయినప్పుడుగాని, తిరిగి సభ్యుడుగా చేర్చుకొనవలెను.

డి) ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల చట్టము 1964లోని సెక్షన్ 21 క్రింద పొందుపరచిన సభ్యత్వ అనర్హతలు కలిగిన వ్యక్తి సంఘ సభ్యునిగా ప్రవేశము పొందుటకుగాని, కొనసాగుటకుగాని అనర్హుడు.

6. **సభ్యత్వమునకు దరఖాస్తు :**

సభ్యత్వమునకు వాటాల కేటాయింపునకు, నిర్ణీత ఫారము యేదైన ఉన్నయెడల అందులోనే సంఘ కార్యదర్శికి దరఖాస్తు పెట్టుకొనవలెను. సదరు దరఖాస్తుదారుడు తాను పెట్టుకొను దరఖాస్తులలో, తానిదివరకేదేని సంఘము లేదా సంఘములో సభ్యుడుగా నున్నయెడల ఆ సమాచారమును ప్రవేశము తేదీలు, యిచ్చిన వాటాధనము మొదలైన వివరములను ఆ దరఖాస్తులో ఉదహరించవలెను. ఈ సంఘము లేక సంఘముల సేవలు యెంతవరకు తాను వినియోగించుకున్నది కూడా ఆదరఖాస్తులో తెలుపవలెను.

అటువంటి ప్రతి దరఖాస్తును పాలకవర్గము ఆమోదించుటయో లేక త్రోసివేయుటయో చేయవలెను. త్రోసివేసిన యెడల అందుకుగల కారణములను గ్రంథస్తము చేయవలెను. మరియు సభ్యత్వమును తిరస్కరించినప్పుడు ఆ నిర్ణయమును, అందుకుగల కారణములను అటువంటి దరఖాస్తుదారులకు, నిర్ణయము తీసుకొన్న 15 రోజులలోగా గాని లేక సభ్యత్వము కొరకు దరఖాస్తు చేసుకున్న తేదీ నుండి (60) రోజులలోపు గాని ఆ విషయమును అవ్యక్తి రిజిష్టరు పోస్టుద్వారా తెలియచేయవలెను.

సొసైటీ ఒక వ్యక్తిని సభ్యునిగా చేర్చుకొనిన వెంటనే అతని పేరును సంబంధిత రికార్డులో రికార్డు చేయవలెను. ప్రతి సభ్యునికీ ఒక ఫోటో గుర్తింపు కార్డు యివ్వవలెను.

7. **సంఘ సేవలకు అర్హత :**

సంఘ సభ్యత్వము ఆటోమేటిక్ కాదు. సంఘము తన సేవలను విస్తరించగలిగినపుడు మాత్రమే అవ్యక్తి సభ్యత్వము పొందవచ్చు.

ఎ) సంఘ ఉద్దేశ్యములు, లేక యిటువంటి ఉద్దేశ్యములేకల వేరొక సంఘములో యిదివరకే సభ్యుడుగానున్న వ్యక్తి, మరియు అటువంటి వేరొక సంఘసేవల నందుకొన్నవాడు, అటువంటి సేవలను యీ సంఘమునుండి, రిజిష్టారు వ్రాతమూలకమైన అనుమతితో తప్ప అందుకొనగూడదు.

బి) ప్రతి సభ్యుడు కనీసము ఒక వాటానైనా సంఘములో తీసికొనవలెను. ఐతే, యే సభ్యుడూ సొసైటి మూలధనములో

1/5 వంతు కాని, రూ॥5,000లకు మించికాని, వాటాను కలిగియుండరాదు. ప్రతి సభ్యుడు తాను వాటాలు తీసుకొనునప్పుడు షేరు ఒకటికి ఐదు రూపాయల చొప్పున ప్రవేశరుసుమును చెల్లించవలెను. అయితే ఆ ప్రకారముగా చెల్లింపబడు మొత్తము రూ.50లకు మించరాదు. అయితే చనిపోయిన సభ్యుల తాలూకు వారసులు లేక నామినీలు తమ వారసత్వరీత్యాగాని, నామినీరీత్యాగాని అర్హతపొందిన వాటాలపై తిరిగి ప్రవేశ రుసుము చెల్లించనక్కరలేదు.

సి) సంఘ అధ్యక్ష, కార్యదర్శులచే సంతకములు చేయబడి, సంఘ మొహరు కలిగిన షేరు సర్టిఫికెట్లను ప్రతి సభ్యునకు ఆయన తీసుకొన్న షేర్ల ప్రాప్తికి, షేర్ల విలువ పూర్తిగా చెల్లించిన మీదట, యివ్వవలెను.

డి) షేరు సర్టిఫికెటు పోయినా, శిథిలమైనా వేరొక (నకలు) సర్టిఫికేటును, పాలకవర్గము వారు అవసరమని భావించిన రీతిగా, వివరములను ప్రకటించిన మీదట జారీ చేయవచ్చు. ఆవిధముగా జారీ చేయుటకు, ఆక్షేపణ యేదైన అందినయెడల పాలక వర్గమువారు దానిని విచారించి నిర్ణయము తీసుకొనవచ్చు. పాలవర్గము వారి నిర్ణయమే తుది నిర్ణయము. సర్టిఫికిట్ శిథిలమైనప్పుడు లేక పాడైనప్పుడు, సదరు సర్టిఫికెటును రద్దుచేయమని దాని స్థానే నకలు సర్టిఫికెటును జారీ చేయమని, జారీ చేసేముందు శిథిలమైన లేక పాడైపోయిన సర్టిఫికెటును వెనుకకు తీసుకొనుమని ఉత్తర్వులు జారీ చేయవచ్చు.

ఈ బైలా ప్రకారము జారీ చేయబడిన ప్రతినకలు సర్టిఫికెటుకు రూ॥ 20లు చొప్పన రుసుము వసూలు చేయబడవలెను.

సభ్యుడు తాను సంఘములో చేరినవెంటనే సంఘము అందించు సేవలకు అర్హుడగును.

8. సభ్యుడెవరైన, తన సభ్యత్వమునకు రాజీనామా చేయదలచినయడల ఆయన సంఘకార్యదర్శికి, రాజీనామా ఉత్తరమును రిజిష్టరు పోస్టుద్వారా పంపవలెను. ఆ వుత్తరము సంఘమునకు అందిన తేది నుండి రాజీనామా అమలులోనికి వచ్చును. వాపసు తీసుకొనుటకు

అనుమతింపబడిన షేర్ల విలువనుగాని, రాజీనామా చేసిన సభ్యుని తాలూకు షేరు ధనమును కాని, వుంటే డివిడెండుతో సహా, సదరు సభ్యునకు వాపసు యిచ్చి వేయవలెను. గత మార్చి 31తో అంతమైన యే సంవత్సరములో నున్న మొత్తం షేరు ధనములో 10%కు మించి ఆ సంవత్సరములో వాపసు యిచ్చియుండ కూడదు. ఈ పరిమితము 9, 11,12, నెం. బైలాల క్రింద వాపసు యిచ్చివేయబడిన షేరు ధనము మొత్తములకు గాక మిగతా అన్నింటికి వర్తించవలెను.

9. 1-వ నెంబరు బైలాలో ఉదహరింపబడిన వ్యవహారిక విస్తీర్ణములో నుండి తన నివాసమును మార్చుట వలన కాని, స్వంత గొఱ్ఱెలు లేని కారణము చేత కాని, మరే యితర కారణము వలన కాని సభ్యుడుగా నుండు అర్హతను గోల్పోయిన యెడల, సంఘము ఆయన పేరును సభ్యత్వ జాబితానుండి తొలగించవలెను. ఆ విధముగా తొలగించుటకు పూర్వము ఆయన స్వయముగాకాని, యితర పక్షమున కాని, సంఘమునకు చెల్లించవలసిన మొత్తము లేమైన యున్న యెడల వాటిని సంఘము వసూలు చేయవలెను.

10 (1) సభ్యుడెవరైనా చనిపోయిన యెడల ఆకారణము వలననే ఆయన సభ్యత్వము రద్దు కావలెను.

(2) తదనంతరము, తన షేరు లేక షేరు ధనము లేక యితర మొత్తములు యెవరికి చెందవలెనో వారి పేరు లేక పేర్లను ప్రతి సభ్యుడు నామ నిర్దేశము చేయవలెను. ఆ విధముగా నామనిర్దేశము చేయబడినవారి సంఖ్య సభ్యునకున్న షేర్ల సంఖ్యకు మించరాదు. సాధ్యమైనంత వరకు యెవరెవరికి యెంతెంత మొత్తం చెల్లించవలెనో, షేరు పూర్తి మూల్యము ప్రాప్తికి, నిర్దుష్టము చేయబడవలెను.

సభ్యుడు చేసిన నామనిర్దేశము, లేక అందులోవచ్చు మార్పు లేక తొలగింపు:

(i) వ్రాత మూలకముగ చేయబడి, కనీసము యిరువురి వ్యక్తుల సమక్షమున చేవ్రాలు చేయబడినప్పుడు.

(ii) ఇందుకొరకు వ్రాయబడుచున్న పుస్తకములలో చేర్చబడినప్పుడు తప్ప అతని మరణానంతరము చెల్లనేరవు.

సభ్యుడు ఎట్టి నామనిర్దేశము చేయని ఎడల, సంఘము ఆయన మరణానంతరము, తన కార్యాలయ సింహద్వారము వద్ద ఒక ప్రకటనను

ప్రదర్శించుచు చనిపోయిన సభ్యుని తాలూకు వారసులు లేక న్యాయ సమ్మతమైన హక్కుదారులు నోటీసులో ఉదహరించిన నిర్ణీత గడువులోపల హక్కులనుకాని, ఆక్షేపణలను కాని చేయవలెనని, సదరు ప్రకటనద్వారా ఆహ్వానించవలెను. ఇందు నిమిత్తము హక్కులు లేక ఆక్షేపణలు యేవైన అందిన యెడల వాటిని విచారించి, పాలక వర్గము అవసరమని భావించిన విచారణలను జరిపి, పాలకవర్గము దృష్టిలో యెవరు వారసులో యెవరుకారో నిర్ణయించిన పిమ్మట, అట్టి వారికి మాత్రమే షేరు ధనము లేక యితర మొత్తములను చెల్లించవలెను.

చనిపోయిన సభ్యుని తాలూకు మొత్తములను చెల్లించవలసి వచ్చినప్పుడు, పాలకవర్గము యిందుకు సంబంధించిన మొత్తములను సభ్యుని నుండి యిద్దరు జామీను దారులను తీసుకొని, మొత్తమును బట్వాడా చేయవలెను.

11 (ఎ) సభ్యుడు తాను సభ్యత్వము నుండి విరమించుకొనిన నాటికి సంఘమునకు యివ్వవలసిన బాకీలకు, 3-వ నెంబరు బైలాలో చెప్పబడిన ప్రకారము తాను సభ్యత్వము విరమించుకున్న తేది నుండి 2 సంవత్సరముల వరకు గత సభ్యత్వమునకు సభ్యుడు బాధ్యుడైయుండవలెను. ఏ సభ్యుడు తన షేరు లేక షేర్లను బదిలీ చేసినయెడల బదిలీ చేసిన తేది నుండి రెండు సంవత్సరముల వరకు అతని బాధ్యత పోదు. చనిపోయిన సభ్యుని తాలూకు ఆస్థిపై, 3-వ నెంబరు బైలాలో చెప్పబడిన ప్రకారము, సంఘమునకు, అయన చనిపోవు తేది నాటికి రావలసిన బాకీలన్నిటికి, చనిపోయిన తరువాత రెండు సంవత్సరముల వరకు పూచీ వహించియుండును.

(బి) 11(ఎ) బైలాలో చెప్పబడి యున్నప్పటికి దానితో నిమిత్తము లేకుండ 64-వ సెక్షన్ క్రింద సంఘము ఎత్తివేయబడినప్పుడు సంఘములో సభ్యత్వము చాలించుకున్న వెనుకటి సభ్యునియొక్క పూచీ సంఘమును ఎత్తివేయవలసిందిగా జారీ చేయబడిన ఉత్తరువుల తేదీకి పూర్వము రెండు సంవత్సరముల లోపల గతించిన సభ్యుని తాలూకు ఆస్థియొక్క పూచీ ఎత్తివేయు కార్యక్రమము పూర్తి అగు వరకు అట్లేయుండును. అయితే, సభ్యత్వము రద్దు అగు తేదీనాడు లేదా చనిపోవు తేదీవరకు, ఆయా సందర్భమును బట్టి ఉన్న అప్పులకు మాత్రమే వర్తించును.

12 (ఎ) ఏ సభ్యుడూ తనకున్న షేరు లేదా రావలసిన మొత్తములను కనీసము ఒక సంవత్సరము పాటైనా సంఘములో ఉంచిన తరువాతనూ, మరియు సంఘ సభ్యునికి మాత్రమే బదలాయించినప్పడు మాత్రమే బదలాయింపును అనుమతించవలెను. అయితే, పాలకవర్గము వారు అనుమతించిన తరువాత కాని, యే బదలాయింపు ఆచరణలోనికి రాదు.

(బి) సభ్యుడు చేయు షేరు బదలాయింపు యీదిగువ సందర్భములలో మాత్రమే చెల్లుబడి కాగలదు :

(i) సభ్యుడు ఎటువంటి షేరు లేక మొత్తమును ఒక సహకార సంవత్సర కాలమునకు తగ్గకుండ సంఘములో కలిగియుండవలెను.

(ii) బదలాయింపు సభ్యునకు మాత్రమే చేయవలెను.

(iii) షేరు బదలాయింపు రిజిష్టరులో, షేరు బదలాయింపుదారుచే పేరు నమోదైయుండవలెను.

ఏ సభ్యుడైన షేరు బదలాయింపునకు దరఖాస్తు చేసిన యెడల, కొత్త షేర్లను కేటాయించవలసినదిగా కోరుచు అందిన దరఖాస్తునకు ప్రథమ గణ్యత నీయవలెను.

13. నిధులు :

13ఎ) సంఘము సాధారణముగ యీదిగువ వనరులనుండి నిధులను సేకరించుచుండలెను.

1) ప్రవేశ రుసుము మరియు వాటాధనము.

2) రుసుము లేక 38వ బైలా ప్రకారము విధించిన విరాళము.

3) మరియు ప్రభుత్వము లేక యితర వనరుల నుండి అందిన గ్రాంటులు.

4) కేంద్ర సహకార బ్యాంకుల నుండి, షెడ్యూల్డు బ్యాంకుల నుండి, ప్రభుత్వము తదితర సంస్థల నుండి అందుకున్న రుణములు.

13బి) సంఘము తీయు మొత్తము అప్పలు, అవి సభ్యుల నుండి కాని యితరుల నుండికాని, చెల్లించబడిశ వాటాధనము, క్షేమ నిధి కలపగా యేర్పడిన మొత్తమునకు ఐదు రెట్లకు మించియుండరాదు.

14. పాలనా నిర్వహణ :

మహాజన సభ దఫదఫాల చేయు తీర్మానములకు లోబడి సంఘ వ్యవహారములకు సంబంధించిన పాలనా నిర్వహణ ఏడుగురు సభ్యులకు మించని కార్యనిర్వాహక వర్గము ఆధీనములో నుండును.

15. పాలకవర్గ సభ్యులు, మహాజనసభచే, సాధారణ సభ్యుల నుండి ఎన్నుకొనబడుదురు. ఆ ఎన్నిక 1964 సంవత్సర సహకార సంఘముల చట్ట నిబంధనలననుసరించి జరగవలెను.

పాలకవర్గ సభ్యుల పదవీకాలము, సంఘ అధ్యక్షుడు పదవీ స్వీకారము చేసిన తేదీతో మొదలై, ఆ తేదీ నుండి ఐదు సంవత్సరములు ఏ తేదీతో ముగియునో అంతవరకే యుండవలెను. ఈ మధ్యకాలములో యేర్పడిన ఖాళీలను పాలకవర్గ మిగతా సభ్యులు తమ సభాముఖంగా కోఆప్షన్ ద్వారా భర్తీ చేయవలెను. ఆ విధముగా కోఆప్ట చేయబడిన సభ్యుల పదవీ కాలము కూడ, అధ్యక్షుడు పదవీ స్వీకారము చేసిన తేదీ నుండి ఐదు సంవత్సరము లెప్పటికగునో అప్పడే ముగియును.

పాలకవర్గములో ఖాళీలున్నంత మాత్రమున ఆపాలక వర్గము చేసిన తీర్మానములు చెల్లరాదని చెప్పటకు వీలు లేదు.

పాలకవర్గ సభ్యుడెవరైనను, ఎప్పడైనా కార్యదర్శికి రాజీనామా పత్రమును పంపుట ద్వారా తన పదవికి రాజీనామా చేయవచ్చు. అయితే పాలవకర్గము యేతేదీన ఈ రాజీనామాను ఆమోదించునో ఆ తేదీ నుండి మాత్రమే అది అమలు లోనికి వచ్చును.

మహాజనసభ, పాలకవర్గములోని ఎన్నికైన సభ్యుని ఎవరినైన, తొలగించి, ఆయన స్థానే వేరొకరిని, ఆస్థానములో ఎన్నుకొను అధికారము కలదు. మరియు, ఆవిధముగా యెన్నుకొనబడిన సభ్యుని పదవీకాలము అసలు పాలకవర్గ పదవీకాలము ముగిసినప్పడే ముగియును.

ఎన్నుకోబడిన పాలకవర్గ సభ్యులు తమలోనుండి ఒక అధ్యక్షుడిని కార్యదర్శిని ఎన్నుకొనవలెను.

16. సంఘ వ్యవహారములను నిర్వహించుటకు పాలక వర్గము కనీసం ప్రతి మూడు మాసములకు ఒకసారి సమావేశము కావలెను. పాలకవర్గ సమావేశమునకు కోరం (4).

పాలకవర్గ సభాసమక్షములోనున్న విషయములన్నియు అధిక సంఖ్యాక ఓటు ద్వారానే నిర్ణయింపబడవలెను. ఓట్లు సమానముగా వచ్చినప్పుడు అధ్యక్షునకు లేదా అగ్రాసనాధిపతికి 'కాస్టింగ్ ఓటు' ఉండవలెను. ఏ పాలకవర్గ సభ్యుడూ కూడ, తన స్వవిషయము చర్చింపబడునప్పుడు ఈ సమావేశములో నుండరాదు. అత్యవసర నిర్ణయము తీసుకొనబడవలసినప్పుడు, పాలకవర్గ సమావేశమును పిలుచుటకు వ్యవధి లేనప్పుడు, అవలంభించిన పద్ధతిని గురించి పాలకవర్గము, కార్యదర్శి, పాలకవర్గ స్థానిక సభ్యులకు సర్క్యులేషన్ ద్వారా పొందిన ఉత్తరములను, కార్యదర్శి, పాలకవర్గము వారి ఆమోదము నిమిత్తము వచ్చే సమావేశంలో నుంచవలెను. ఆవిధముగా, చేసిన సర్క్యులేషనులో భేదాభిప్రాయమేదైన వ్యక్తము చేయబడిన యెడల విషయ నిర్ణయము సర్క్యులేషన్ ద్వారా చేయబడకూడదు. ఆ విషయము పాలకవర్గ సమావేశము ముందుంచవలెను. సంఘం వ్యవహారములను నిర్ణయించుటకు పాలకవర్గ సమావేశమును కనీసము మూడు నెలలకొకసారి అవసరమైతే అంతకన్న తక్కువ వ్యవధిలో కాని ఏర్పాటు చేయవలెను. 15 మంది లేక అంతకు మించి సభ్యులు సంతకము చేసి వ్రాతమూలకముగా కోరినప్పుడుగాని, పెట్టుబడి బ్యాంకు, లేదా రిజిష్ట్రారు కోరినప్పుడు కాని అధ్యక్షుడు రిక్విజిషన్ అందిన 15 రోజులలోగ, పాలకవర్గ సమావేశమును పిలువ వలెను.

16ఎ) బైలాలు యిచ్చిన సాధరణ అధికారములకు భంగము లేకుండ యీ దిగువ అధికారములు పాలకవర్గమునకు యివ్వడమైనది.

(i) సభ్యులను చేర్చుకొనుట.

(ii) సభ్యుల వాటా మూలధనం గురించి, వాటా మూలధనం. బదలాయింపు గురించి నిర్ణయించుట.

(iii) సహకార సంఘముల చట్టము 1964 సెక్షన్ 21 ప్రకారము అనర్హతకు గురి అయిన సభ్యుల తొలగింపు గురించి జనరల్ బాడీకి సిఫార్సు చేయుట.

(iv) అనర్హతకు గురిఅయిన పాలకమండలి సభ్యుల తొలగింపు గురించి జనరల్‌బాడీకి సిఫార్సు చేయుట, పాలక మండలి సభ్యత్వము కోల్పోయిన సభ్యుని తిరిగి పాలకమండలిలో చేర్చుకొనుటకై జనరల్

బాడీకి సిఫార్సు చేయుట. వివిధ రిపోర్టులను జనరల్ బాడీలో ప్రవేశపెట్టుట.

(v) ఋణములు, డిపాజిట్ల ద్వారా నిధుల సమీకరణ, వాటిని పెట్టుబడి పెట్టుట.

(vi) సొసైటీలో సభ్యత్వము పొందిన తేదీ ప్రాతిపదికగా ప్రధాన కార్య నిర్వహణ అధికారి యొక్క నిర్దిష్ట సిఫార్సు మేరకు సభ్యులకు ఋణములు, అడ్వాన్సులు యిచ్చుటతో పాటు, సభ్యులకు సేవలను అందించుట, ఋణ సౌకర్యములను కల్పించుట.

(vii) వార్షిక బడ్జెట్ కేటాయింపులు ఆధారంగా సొసైటి కార్యకలాపములకు అవసరమైన నిధులను విడుదల చేయుట.

(viii) తమ పదవీకాల పరిమితి ముగియక పూర్వము, సొసైటీ నిబంధనావళిననుసరించి నూతన పాలక మండలి ఎన్నికలను జరిపించుట.

(ix) చట్ట నిబంధనానుసారం జనరల్ బాడీ సమావేశములను నిర్వహించుట.

(x) నిర్దేశిత కాలపరిమితి లోపల జమాఖర్చులను ఆడిట్ చేయించుట. ఆడిట్ రిపోర్టును జనరల్‌బాడీ సమావేశములో ప్రవేశపెట్టుట.

(xi) సొసైటీ దైనందిన వ్యవహారములకు సంబంధించి తగు నిర్ణయములు తీసికొనుట.

(xii) అడ్మినిస్ట్రేటివ్, ఆపత్కాల నిధి పరిస్థితిని బట్టి జనరల్ బాడి మరియు రిజిస్ట్రారు ఆమోదముతో సొసైటీ ఉద్యోగుల, అర్హతలు, నియామకము, వారి జీత భత్యములను నిర్ధారించుట.

(xiii) సెక్షన్ 51 పరిధిలోని విచారణ నివేదికలను 52, 53 పరిధిలోని ఇన్‌స్పెక్షన్ నివేదికలను, సెక్షన్ 50 పరిధిలో ఆడిట్ నివేదికలను నిర్దేశిత కాల పరిమితి లోపల జనరల్ బాడీ సమావేశములో ప్రవేశ పెట్టుట.

(xiv) ఆడిట్ రిపోర్టులో మరియు 51, 52, 53 సెక్షన్ల పరిధిలోని నివేదికలలో ఎత్తి చూపబడిన పొరపాట్లను సరిదిద్దుకొనుట.

(xv) సెక్షన్ 59 క్రింద ఎవరైన సొసైటి అథారిటీ లేక ఉద్యోగిని సస్పెండు చేయుట.

(xvi) సహకార సంఘముల చట్టము క్రిందగాని లేక మరేదైనా చట్టము క్రిందగాని క్రిమినల్ దుశ్చర్యకు పాల్పడిన వారిపై న్యాయ సంబంధిత క్రిమినల్ చర్యలను చేపట్టుట.

(xvii) బకాయి దారుల జాబితాను తయారుచేసి బహిరంగముగా ప్రకటించుట ఆ వివరములను జనరల్ బాడీకి తెలియపరచుట.

(xviii) ఇవ్వబడిన ఋణములపై ఎప్పటి కప్పడు సమీక్ష జరుపుట, ఓవర్‌డ్యూ ఋణములు, అడ్వాన్సుల రికవరీకి తగు లీగల్ చర్యలు తీసుకొనుట.

(xix) సొసైటీ స్థితిగతుల గురించి పర్యవేక్షక సంఘానికి, రిజిష్ట్రారుకు, ఫైనాన్సింగ్ బ్యాంకుకు, ఫెడరల్ సొసైటీకి తగు సమాచారమును అందించుట.

(xx) పాలకమండలి సభ్యులకు వారి బంధువులకు యివ్వబడిన ఋణములు సొసైటీతో వారు జరిపిన వ్యాపారము, వారిలో బకాయి పడినవారు ఎందరు, బకాయిలు రాబట్టుటకు వారిపై తీసుకొనబడిన చర్యల గురించి రిపోర్టును జనరల్ బాడీకి పంపుట.

(xxi) వార్షిక నివేదిక, వార్షిక ఆర్థిక నివేదిక, వార్షిక ప్రణాళిక, వార్షిక బడ్జెట్‌ను జనరల్ బాడీలో ప్రవేశపెట్టుట.

(xxii) సొసైటీ సభ్యులు, అధికారులు, ఉద్యోగులలో సహకార భావనను, విద్యను పెంపొందించుట.

(xxiii) ఈ క్రింది అంశములకు సంబంధించిన సమాచారమును, రిపోర్టులు, స్టేటుమెంట్లను జనరల్ బాడీలో ప్రవేశపెట్టుట.

ఎ) ఆస్తుల విక్రయము.

బి) ద్రవ్యలోటు, నిల్వలలో లోటు.

సి) రిజర్వు ఫండు, ఇతర ఫండ్‌ల ఏర్పాటుతో పాటు నికర లాభమును వినియోగించుటపై రూపొందించిన పథకములు.

డి) నిరర్థక బాకీలను రద్దుచేయుట.

ఇ) సభ్యత్వమును తొలగించుట.

ఎఫ్) సహకార విద్యానిధి, పరిపాలనా నిధి ఆపత్కాల నిధులకు చెల్లించవలసిన మొత్తము.

జి) సొసైటీ ప్రయోజనములకు వ్యతిరేకముగా వ్యవహరించిన సభ్యుని సొసైటీ నుండి బహిష్కరించుట.

హెచ్) ఫైనాన్సింగ్ బ్యాంకు మరియు యితర సొసైటీలకు తమ సొసైటీని అనుబంధం చేయుట.

ఐ) ఫైనాన్సింగ్ బ్యాంకు మరియు యితర సొసైటీలకు పంపు ప్రతినిధులను ఎన్నుకొనుట.

జె) పర్యవేక్షక సంఘమును, సొసైటీ ఆడిటర్లను నియమించుట, వారి రిపోర్టులను పరిశీలించుట తదుపరి చర్యలను చేపట్టుట.

16బి) పాలకవర్గ సభ్యుల సేవలు ప్రతిఫల రహితములై యుండవలెను. పాలకవర్గమువారు నిర్ణయించి, రిజిష్ట్రారు వారి ఆమోదమును పొందిన రేట్ల ప్రకారము, పాలకవర్గమువారు ప్రయాణ దిన బత్తెములను పొందుటకు అర్హులు.

అయితే, సంఘ సమావేశము జరిగిన తేదీనే మరొక సహకార సంస్థ మీటింగు జరిగినప్పుడు, ఆమీటింగునకు కూడా హాజరై, ఆ సహకార సంస్థల నుండి కూడా ప్రయాణ, తదితర బత్తెములను వారు తీసుకొనరాదు.

ప్రయాణ తదితర బత్తెములను కోరువ్యక్తి, తాను వేరొక సంఘమునుండి యిదే ప్రయాణమునకు ప్రయాణ బత్తెమును, తదితర బత్తెములను కోరలేదని తీసుకొనలేదని టి.ఎ. బిల్లుకు సర్టిఫికెటును జత చేయవలెను.

16సి) సంఘము సమావేశములను నమోదు చేయుటకు మినిటు పుస్తకము నొకదానిని కలిగియుండవలెను. దానిలో, సమావేశమునకు హాజరైన సభ్యుల పేర్లు ప్రతి సమావేశములోను జరిగిన చర్య నమోదు చేయబడవలెను.

17. పాలకవర్గ సభ్యుడెవరైనను మూడు వరుస సర్వసభ్య సమావేశములకు హాజరుకానియెడల, ఆయన పాలకవర్గములో సభ్యత్వమును గోల్పోవును.

కమిటీ తన పదవీకాలములో అమెంబరును ఒకసారి కన్నా ఎక్కువ తిరిగి నియమించరాదు.

18(i) పాలకవర్గము, దఫదఫాల చేయు తీర్మానములకు లోబడి సంఘ వివిధ అధికారులు యీదిగువ చూపిన అధికారములను కలిగియుందురు.

ఎ) అధ్యక్షునకు సంఘముపై సమగ్రాధికారములుండి, సంఘ ఆస్తులన్నియు ఆయన అధీనములో నుండును.

బి) అధ్యక్షుని సమగ్రాధికారమునకు లోబడి కార్యదర్శిచే సంఘ వ్యవహారములు నిర్వహించబడుచుండును. కార్య నిర్వహణకంతకు కార్యదర్శియే బాధ్యత వహించియుండును.

సి) కార్యదర్శికి పనినుండి విశ్రాంతి కావలసియున్న యెడల, పాలకవర్గములోని ఒకరుగాని అంతకుమించిన వారికిగాని ఆ బాధ్యతలను అప్పగించుచు అధ్యక్షుడు ప్రత్యామ్నాయ యేర్పాట్లను చేయవచ్చు.

(ii) మహాజన సభ శాంక్షన్ చేసిన బడ్జెట్ కేటాయింపునకు లోబడి, పాలకవర్గము దఫదఫాల సిబ్బంది సంఖ్య వారికి యివ్వదగిన జీతముల స్కేళ్ళు, బత్తెములు, ఫంక్షనల్ రిజిష్ట్రారుగారి పూర్వానుమోదముతో నిర్ణయించవలెను. సిబ్బంది యావన్మంది నియామకము చేయవలెను.

ఎ) సిబ్బందిలోని ప్రతి సభ్యుడు యీదిగువ తరగతుల సెలవుకు అర్హులైయున్నారు. అయితే, సిబ్బందిలో ఏ ఒక్కరూ సెలవు తమ హక్కుగా భావించరాదు. సెలవు నిరాకరించుచు యివ్వబడిన ఉత్తరువులపై అప్పీలు లేదు.

| | | |
|---|---|---|
| కాజువల్ సెలవు | : | సంవత్సరమునకు 12 రోజులు |
| ప్రివిలేజి సెలవు | : | ప్రతి 11 నెలల కాలము డ్యూటిలో వున్నవారికి డాక్టరు సర్టిఫికెట్ మీదగాని, లేకగాని, ఒక నెల. |

బి) సంఘ సిబ్బంది యావన్మందికి కాజువల్ సెలవును కార్యదర్శి, ప్రివిలేజి సెలవును అధ్యక్షుడు మంజూరు చేయవలెను.

సి) సిబ్బందిలోని సభ్యునిపై జరిమాన వేయుటకు, తాత్కాలికముగా తగ్గించుటకు, పని నుండి తీసి వేయుటకు అధ్యక్షుడు అధికారము కలిగియున్నాడు. జరిమానా విషయములో తప్ప, అధ్యక్షుడు

శిక్షించుచు చేసిన ప్రతి ఉత్తరువుపైన పాలకవర్గమునకు, అప్పీలు చేసుకొను హక్కు శిక్షింపబడిన ఉద్యోగికి కలదు. ఏ ఉద్యోగికి రూ॥5లకు మించని జరిమానా తప్ప, మరేయితర శిక్షను ముందుగా వ్రాతమూలకముగా, చర్యతీసుకొనుటకు గల కారణములను తెలుపకను, తన్నుతాను ముఖస్థముగా సమర్థించుకొను అవకాశమును యివ్వకుండ ఎటువంటి శిక్షను విధించరాదు.

శిక్షను విధించుచు ఉత్తర్వులు జారీ చేసిన తేదీ నుండి మూడు మాసముల లోపల అప్పీలు చేసుకొనని యెడల, అటుపిమ్మట అప్పీలును చేపట్టరాదు.

(iii) పాలకమండలి సభ్యులకు అనర్హతలు :

ఈ క్రింది అనర్హతలు గల వ్యక్తులు సొసైటీ పాలక మండలి సభ్యులుగా ఎంపిక కాకూడదు, కొనసాగరాదు.

ఎ) సొసైటీ వేతనముతో పనిచేయు ఉద్యోగితోగాని, లేక ఆసొసైటీ యొక్క వేతనముపై పనిచేయు ఉద్యోగితోగాని అతిదగ్గర బంధుత్వమును కలిగియుండుట.

బి) సొసైటీకిగాని, మరేదైనా సొసైటీకిగాని సొమ్ము రూపములోగాని, లేక వస్తు రూపములోగాని బకాయిపడి ఉండుట (నిబంధనలలో నిర్దేశింపబడిన కాలమునకు) లేక కార్యకలాపములు నిలిపివేయబడిన (defunct) సొసైటీ ప్రతినిధి లేక పైన ఉదహరింపబడిన విధముగా బకాయిపడిన సొసైటీ ప్రతినిధి.

సి) సొమ్ము బకాయికి సంబంధించి ఒక వ్యక్తికి వ్యతిరేకముగా ఏదైనా డిక్రీ లేక తీర్పులేక అవార్డు లేక ఆర్డరు జారీ చేయబడి వుండి ఈ చట్టము క్రింద ఆవ్యక్తి నుండి సదరు సొమ్ము వసూలుకు సంబంధించిన చర్యలు ఇంకా కొనసాగుతుండుట.

డి) సొసైటీతో ఒప్పందము కుదుర్చుకున్న ఏదైనా కాంట్రాక్టుతో సంబంధము కలిగియుండుట. (ఆ కాంట్రాక్టుపని పూర్తి అయివుండవచ్చు లేక కొనసాగుతుండ వచ్చు)

ఇ) మానసిక రోగిగా న్యాయస్థానము చేత ప్రకటింపబడినవారు, చెవిటివారు, మూగవారు, కుష్టువ్యాధి గ్రస్థులు.

ఎఫ్) సొసైటీ తరపున లేక సొసైటీకి వ్యతిరేకముగా న్యాయస్థానములో వాదించువారు. (న్యాయవాదులని భావన)

జి) సొసైటీ చేయు వ్యాపారముపై ప్రభావము చూపునవిగా రిజిస్ట్రారుచే ప్రత్యేక లేక సాధారణ ఉత్తర్వు ద్వారా ప్రకటించబడిన వ్యాపారము చేయుట. (సొసైటీ ప్రయోజనము, లక్ష్యములకు విరుద్ధమైన వ్యాపారములని భావన)

హెచ్) సివిల్‌రైట్స్ రక్షణ చట్టము, 1995 క్రింద జైలు శిక్ష విధించబడినవారు.

ఐ) గ్రామ పరిపాలనాధికారులు, రాష్ట్రలేక కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు లేక రాష్ట్ర లేక కేంద్ర ప్రభుత్వ నిధుల నుండి సహాయము పొందుతున్న సంస్థలలోని ఉద్యోగులు లేక కేంద్ర లేక రాష్ట్ర ప్రభుత్వములకు చెందిన సంస్థలలో ఉద్యోగులు.

అయితే, ఈ క్లాజులో ఉదహరింపబడిన ఉద్యోగుల సంక్షేమం కొరకు ఏర్పాటు కాబడిన సొసైటీల పాలక వర్గమునకు ఈ క్లాజు వర్తించదు.

జె) అనైతిక చర్యలకు పాల్పడినందుకుగాను క్రిమినల్ కోర్టు చేత శిక్షింపబడినవారు. అయితే, శిక్ష విధింపబడిన తేదీనుండి (5) సం॥ల వరకు మాత్రమే ఈ అనర్హత వర్తిస్తుంది. అదే సందర్భములో ఈ క్లాజులో ఉదహరింపబడిన నేరములకుగాను జైలుశిక్ష కూడా విధంపబడినట్లయితే, జైలు శిక్ష అనుభవించిన కాలము, మరియు శిక్షాకాలము ముగిసినప్పటి నుండి 5 సంవత్సరముల వరకు ఈ అనర్హత కొనసాగుతుంది.

ఒక సొసైటీ యొక్క ప్రతినిధి మరొక సొసైటీ పాలకవర్గములో ఉండి ఉండవచ్చు. అటువంటి సందర్భములో, ఈ క్రింది సందర్భములలో అతని ప్రాతినిధ్య హోదా రద్దవుతుంది.

(i) ప్రతినిధిగా అతనికి యివ్వబడిన అనుమతి ఉపసంహరించుకొనబడినప్పుడు.

(ii) ఆవ్యక్తిని తన ప్రతినిధిగా ఎన్నుకొన్న సొసైటీ పాలక మండలి సస్పెండ్ అయినప్పుడు.

(iii) ఆవ్యక్తి ప్రాతినిధ్యము వహిస్తున్న సొసైటీ కార్యకలాపములు నిలిచి పోయినప్పుడు, లేక ఒక నిర్దిష్టకాలము పాటు మరొక సొసైటీకి

చేయవలసిన చెల్లింపులు చేయక, బకాయిపడినప్పుడు.

(iv) ఆవ్యక్తి ప్రాతినిధ్యం వహిస్తున్న సొసైటీ రద్దు అయినప్పుడు.

(v) ఇద్దరుకన్న ఎక్కువమంది పిల్లలుగల వ్యక్తులు సొసైటీ పాలకవర్గ సభ్యులుగా అనర్హులు:

అయితే ఆంధ్రప్రదేశ్ సహకార సంస్థల (సవరణ) చట్టము, 1995 అమలులోనికి వచ్చిన ఒక సంవత్సరములోపు జన్మించిన అదనపు సంతానమునకు ఈ సెక్షన్ వర్తించదు.

అదే విధముగా ఈ చట్టము అమలులోనికి వచ్చు సమయమునకే ఒకవ్యక్తికి ఇద్దరు కన్న ఎక్కువ సంతానము ఉండి వుండవచ్చును. (ఈ చట్టము అమలులోనికి వచ్చిన ఒక సంవత్సరములోపు జన్మించిన వారు మినహాయించి), ఈ చట్టము అమలులోనికి వచ్చిన తర్వాత అతనికి అదనముగా పిల్లలు పుట్టనంతకాలం ఆవ్యక్తి సొసైటీ పాలకమండలి సభ్యత్వానికి అర్హుడే.

ఎవరైనా, ఒక వ్యక్తికి ఈ సబ్ సెక్షన్‌లోని అనర్హతలు వర్తించకుండా మినహాయింపు యిచ్చు అధికారము రాష్ట్ర ప్రభుత్వానికి వుంటుంది. అయితే, అందుకు గల కారణములను లిఖిత పూర్వకముగా పేర్కొనవలెను.

ఇద్దరుకన్న ఎక్కువ మంది పిల్లలు గల వ్యక్తులు సొసైటీ పాలకవర్గ సభ్యులుగా అనర్హులు. అయితే, ఆంధ్రప్రదేశ్ సహకార సంస్థల (సవరణ) చట్టము 1995 అమలులోనికి వచ్చిన (ఈ సవరణ 02-01-1995 నుంచి వచ్చింది) ఒక సంవత్సరములోపు జన్మించిన అదనపు సంతానమునకు ఈ సెక్షన్ వర్తించదు.

అదే విధముగా ఈ సవరణ చట్టము అమలులోనికి వచ్చు సమయమునకే (02-01-1995) ఒక వ్యక్తికి యిద్దరుకన్నా ఎక్కువ సంతానము ఉండి ఉండవచ్చును. (ఈ చట్టము అమలులోనికి వచ్చిన ఒక సంవత్సరములోపు జన్మించినవారు మినహాయించి) సవరణ అమలులోనికి వచ్చిన తర్వాత అతనికి అదనముగా పిల్లలు పుట్టనంతకాలం ఆవ్యక్తి సొసైటీ పాలకమండలి సభ్యత్వానికి అర్హుడే. ఎవరైనా ఒక వ్యక్తికి ఈ సవరణలోని అనర్హతలు వర్తించకుండా

మినహాయింపునిచ్చు అధికారము రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటుంది. అయితే, అందుకుగల కారణములను లిఖిత పూర్వకముగా పేర్కొనవలెను.

(vi) రాష్ట్ర శాసనసభ సభ్యుడు, పార్లమెంట్ ఉభయ సభలలో ఏదైనా సభలోని సభ్యుడు, మున్సిపల్ కార్పొరేషన్ మేయరు, మున్సిపల్ కౌన్సిల్ ఛైర్మెన్, జిల్లా పరిషత్‌కు ఎన్నికకాబడిన సభ్యుడు లేక జిల్లా పరిషత్ అధ్యక్షుడు, లేక మండల పరిషత్‌కు ఎన్నికకాబడిన సభ్యుడు లేక మండల పరిషత్ అధ్యక్షుడు, లేక గ్రామ పంచాయత్ సర్పంచ్‌లు, సొసైటీ పాలకమండలి సభ్యులుగా ఎంపిక కావచ్చు. అయితే, ఆ విధముగా ఎన్నికకాబడిన 15 రోజుల లోపల వారు తమ పదవులకు రాజీనామా చేయాలి. లేక ఆపదవుల నుండి వారు తొలగింపబడాలి. లేనట్లయితే, వారి సొసైటీ పాలకమండలి సభ్యత్వం రద్దవుతుంది. అదే విధముగా, సొసైటీ పాలక మండలి సభ్యునిగా కొనసాగుతున్న వ్యక్తి ఎవరైనా, పైన ఉదహరింపబడిన పదువులకు ఎన్నికయినట్లయితే, అవిధముగా ఎన్నికైన వ్యక్తి 15 రోజుల లోపల సదరు పదవికి రాజీనామా చేయాలి. లేక, ఆ పదవి నుండి తొలగింపబడాలి. లేనట్లయితే, అతని సొసైటీ పాలకమండలి సభ్యత్వం రద్దు అవుతుంది.

(vii) ఒకే వ్యక్తి ఒకే సమయములో రెండు కన్నా ఎక్కువ ఎపెక్స్ సొసైటీ కమిటీలలో గాని, లేక రెండుకన్నా ఎక్కువ కేంద్ర సొసైటీ కమిటీలలోగాని, లేక ఒకటి కన్నా ఎక్కువ కేంద్ర సొసైటీ మరియు ఒకటికన్నా ఎక్కువ ఎపెక్స్ సొసైటీల కమిటీలలోగాని సభ్యుడిగా కొనసాగరాదు.

(viii) ఒక వ్యక్తి క్లాజు (vii) లో ఉదహరింపబడిన ఏవైనా రెండు సొసైటీ కమిటీలలో సభ్యుడై ఉండవచ్చు. అదేవ్యక్తి ఏదైనా కమిటీ సభ్యుడిగా నియమింపబడటం జరుగవచ్చు లేక ఎన్నిక కావటం జరుగవచ్చు. ఆ కమిటీ కూడా ఎపెక్స్ సొసైటీ లేక కేంద్ర సొసైటీ అయినట్లయితే, సదరు కమిటీకి అతని ఎన్నిక లేక నియామకం చెల్లనేరదు.

(ix) ఆంధ్ర ప్రదేశ్ సహకార సంఘముల (సవరణ) చట్టము, 1970 అమలులోనికి వచ్చు సమయమునకే ఒక వ్యక్తి క్లాజు (viii) లో ఉదహరింపబడిన తరహాకు చెందిన రెండుకన్న ఎక్కువ సొసైటీల కమిటీలలో సభ్యుడై ఉండవచ్చు. అటువంటి సందర్భములలో సదరు సవరణ అమలులోనికి వచ్చిన 90 రోజుల లోపల ఏవైనా రెండు సొసైటీలు మినహాయించి, మిగిలిన సొసైటీ కమిటీలలో సభ్యత్వాన్ని సదరు వ్యక్తి

వదులుకొనవలెను. లేని యెడల సదరు 90 రోజుల వ్యవధి ముగిసిన వెంటనే మొత్తం సొసైటీ కమిటీలలో అతని సభ్యత్వం రద్దవుతుంది.

(x) ఒక కమిటీలో సభ్యునిగా ప్రభుత్వం లేక రిజిష్ట్రార్‌చే నియమింపబడిన ప్రభుత్వాధికారికి ఈ సెక్షన్‌లోని నిబంధనలు వర్తించవు.

19. సంఘమునకు చెల్లించిన మొత్తములన్నిటికీ రశీదులు యివ్వబడవలెను. సభ్యుడు చెల్లించు మొత్తములకు యివ్వబడు రశీదులపై అధ్యక్షుడుగాని, కార్యదర్శిగాని, పాలకవర్గము యీ విధి నిర్వహణకు యెవరిని ఎంపిక చేసిన వారు సంతకం చేయవలెను. ఇతరుల నుండికాని, యితర సంఘము నుండిగాని స్వీకరించిన మొత్తములకు యివ్వబడు రశీదులపై పాలకవర్గ సభ్యులు ముగ్గురు సంతకములు చేయవలెను. వారిలో అధ్యక్షుడుగాని, కార్యదర్శికాని ఒకరై యుండవలెను.

20. చట్ట నిబంధనలు, చట్టము, రిజిష్ట్రారు దఫదఫాల నిర్ణయించు లెక్కలను, రిజిష్టర్లను వ్రాయుట పాలకవర్గము విధి అయియున్నది. అందిన నెల రోజులలోగా, రిజిష్ట్రారు ఆడిటు నోట్సును లేదా తనిఖీ రిపోర్టును సర్వసభ్య సమావేశము ముందు ఉంచవలెను. రిజిష్ట్రారుతో ఉత్తర ప్రత్యుత్తరములను జరుపవలెను. మరియు సంఘమునకు సంబంధించిన తదితర కార్యములన్నింటిని నిర్వర్తించవలెను.

21. ప్రతి సంవత్సరం మహాజన సభచే శాంక్షన్ చేయబడి, రిజిస్ట్రారుచే ఆమోదింపబడిన బడ్జెట్ కేటాయింపునకు మించకుండా, సంఘనిర్వహణకు అవసరమైన ఖర్చు పెట్టుటకు పాలకవర్గమునకు అధికార ముండవలెను.

22. సంఘ వేతనోద్యోగములలో నియామకమునకు రిజిష్ట్రారు నిర్ణయించు ప్రమాణముల ప్రకారము హామీ తీసుకొనకుండా యేవ్యక్తి గాని, అధికారిగాని, సిబ్బంది సభ్యుడుగాగాని నియమించరాదు.

రిజిష్ట్రారు, సంఘ ఆయా తరగతికి చెందిన వేతన సిబ్బందినుండి తీసుకొనవలసిన జామీను లేక హామీని యివ్వని ఏ వేతన అధికారిగాని లేక సిబ్బంది సభ్యుని ఉద్యోగములో ఉంచకూడదు.

23. ఈ చట్టము నిబంధనలు ఈ బైలాలకు అనుగుణముగా నుండు ఉపనిబంధనలను, సంఘ నిర్వహణకు, రూపొందించు అర్హత పాలకవర్గమునకు కలదు. అవిధముగా రూపొందించబడిన ఉప

నిబంధనలు సంఘ మినిట్స్ పుస్తకములో చేర్చబడవలెను. ఆమోదము నిమిత్తము రిజిష్ట్రారుకు పంపబడవలెను. రిజిష్ట్రారు ఆమోదము పొందిన తరువాతనే అవి అమలులోనికి రావలెను.

24. **మహాజనసభ :**

సంఘ నిర్వహణకు సంబంధించిన వివిధ విషయముల అంతిమ నిర్ణయాధికారము మహాజన సభకు ఉండును.

1) ప్రతి సంవత్సరములోనూ రెండుకన్న తక్కువ కాకుండా (not less than two) జనరల్ బాడీ సమావేశములను పాలకమండలి ఏర్పాటు చేయవలసి ఉంటుంది.

అదే సందర్భములో ప్రతి ఆరు నెలలకు ఒక జనరల్ బాడీ సమావేశము జరిగి తీరవలెను. అందులో మొదటి అర్థ సంవత్సరములో ఒక సమావేశము జరుపవలెను.

(I-ఎ) సబ్‌సెక్షన్ (1) నిబంధనానుసారం జనరల్ బాడీ సమావేశమును పాలకమండలి ఏర్పాటు చేయనట్లయితే, ఆ జనరల్ బాడీ సమావేశం జరుగవలసిన కాలవ్యవధి ముగిసిన మరుక్షణమే సదరు పాలక మండలి రద్దయినట్లుగా పరిగణింపబడుతుంది. అప్పుడు సొసైటీ నిబంధనావళితో నిమిత్తం లేకుండా ఈ చట్ట నిబంధనానుసారం రిజిష్ట్రారు ఆసొసైటీ జనరల్ బాడీ సమావేశమును ఏర్పాటు చేయువలసివుంటుంది.

మహాజనసభ పాలకవర్గమునకు, బైలాల ప్రకారము దత్తము చేయబడిన విధుల నిర్వహణలో జోక్యము చేసుకొనరాదు. మహాజన సభ నిర్వహించు విధులు ఈ క్రింది విధముగానున్నవి.

(i) పాలకమండలి సభ్యులను ఎన్నుకొనుట, తొలగించుట, సొసైటీ సభ్యులను తొలగించుట.

(ii) రిజిష్ట్రారుకు వార్షిక నివేదికను పంపుట.

(iii) ఆడిట్ రిపోర్టును, వార్షిక సేవలను పరిశీలించుట.

(iv) నికర ఆదాయమును వినియోగించు విధానము.

(v) సొసైటీ నిబంధనావళి సవరించుట.

(vi) సభ్యులను బహిష్కరించుట.

(vii) ఆదాయ వ్యయములకు చెందిన వార్షిక బడ్జెట్‌ను ఆమోదించుట.

(viii) ఫైనాన్సింగ్ బ్యాంకు లేక యితర సొసైటీలకు తమ సొసైటీని అనుబంధముగా చేర్చుట.

(ix) ఫైనాన్సింగ్ బ్యాంకు లేక యితర సొసైటీలకు తమ సొసైటీ తరపున ప్రతినిధులను ఎంపిక చేయుట.

ఫైనాన్సింగ్ బ్యాంకు లేక ఇతర సొసైటీలలో సదరు సొసైటీ ప్రతినిధిగా అధ్యక్షుడే వ్యవహరించవలెను.

(x) సొసైటీ పాలకమండలి సభ్యులు లేక వారి దగ్గర బంధువులకు యివ్వబడిన అడ్వాన్సులు ఋణములను సమీక్షించుట, సొసైటీతో వారు నెరపిన వ్యాపారమును సమీక్షించుట. సొసైటీకి రావలసిన బకాయిలు ఉన్నట్లయితే ఆవిషయమును రిజిష్ట్రారుకు రిపోర్టు చేయుట.

(xi) సొసైటీ సభ్యులలో ఇద్దరిని (పాలకమండలి సభ్యులు కాని వారిని) సొసైటీ అంతర్గత ఆడిటర్లుగా నియమించుట.

(xii) అంతర్గత ఆడిటర్లు అందజేసిన రిపోర్టును పరిశీలించుట.

(xiii) సహకార విద్యానిధికి కొంత మొత్తమును వితరణ చేయుట.

(xiv) సెక్షన్ 50 క్రింద స్పెషల్ ఆడిట్ రిపోర్టును లేక సెక్షన్ 51 క్రింద పంపబడిన విచారణా నివేదికను, సెక్షన్ 52, 53 క్రింద పంపబడిన తనిఖీ నివేదికపై సమీక్ష జరుపుట.

(xv) వసూలు చేయటం సాధ్యంకాని మొండి బాకీలకు సంబంధించిన నిర్ణయము తీసుకొనుట.

(xvi) నిల్వల లోటునుగాని, లేక ద్రవ్యలోటునుగాని పరిష్కరించుట.

(xvii) పర్యవేక్షణ సంఘాలకు సభ్యులను ఎంపిక చేయుట, వాటికి బాధ్యతలను అప్పగించుట, వాటి రిపోర్టులను పరిశీలించుట.

(xviii) సొసైటీ ఆస్తులు, అప్పల బదలాయింపు, సొసైటీ విభజన, లేక మరొక సొసైటీతో విలీనముపై నిర్ణయము తీసుకొనుట.

(xix) పాలకమండలి సభ్యులు విధులకు హాజరగు తీరును సమీక్షించుట.

(xx) సభ్యత్వమును సమీక్షించుట.

(xxi) సభ్యుల అనర్హతలు, పాలకమండలి సభ్యుల అనర్హతలకు సంబంధించిన రిపోర్టుపై సమీక్ష జరుపుట.

(xxii) అవధిని దాటిన ఋణముల గురించి (ఓవర్‌డ్యూ) బకాయిదారుల గురించి సమీక్ష జరుపుట.

(xxiii) ఆపత్కాల నిధి, పాలనా వ్యవహారాల నిధిలో ఉన్న మొత్తమును దృష్టిలో వుంచుకొని ఉద్యోగుల నియామకము, వారి వేతనము, అలవెన్సుల గురించి తగు నిర్ణయములను తీసుకొని రిజిష్ట్రారు ఆమోదమును పొందుట.

25. సంఘ వ్యవహారములను నిర్వహించుటకు పాలకవర్గము సంఘ మహాజన సభను యెప్పుడైనా పిలవచ్చు. మరియు 15 గురు లేక అంతకు పైబడిన సభ్యులు లేక రిజిష్ట్రారు లేక అది బాకీయున్న పెట్టుబడి బ్యాంకు వ్రాతమూలకముగ పంపిన రిక్విజిషన్ (విజ్ఞాపన) అందిన 30 రోజుల లోపున మహాజనసభను పిలువవలెను.

26. సహకార సంవత్సరము ముగిసిన నెల రోజుల లోపుగా సహకార సంవత్సరము ఆఖరు తేదీన ప్రవేశపుస్తకములో ఉన్న ప్రకారము చిరునామాలతో సహా సభ్యుల జాబితాను సంఘము తయారు చేయవలెను. ఈ జాబితా సభ్యుల తనఖీ నిమిత్తము సంఘ కార్యాలయమువద్ద సంఘము పనిచేయు వేళలలో ఉంచబడవలెను. సదరు జాబితా యొక్క నకళ్లను, పాలక వర్గమువారు నిర్ణయించిన రుసుమును తీసుకొని సభ్యులు కోరినప్పుడు విక్రయించుట కార్యదర్శి విధియైయున్నది.

27. సర్వసభ్య సమావేశమునకు (మహాజనసభ) హాజరగుట ప్రతి సభ్యుని విధి అయివున్నది. సర్వసభ్య సమావేశమునకు మొత్తము సభ్యులలో కనీసం 1/10 వంతు హాజరయితే కోరం ఉన్నట్లుగ పరిగణించబడుతుంది.

28. సంఘ అధ్యక్షుడు హాజరైనప్పుడు ఆయనే సర్వసభ్య సమావేశమునకు అధ్యక్షత వహించవలెను. ఆయన లేనప్పుడు, సమావేశమునకు హాజరైన సభ్యులు తమలోనుండి ఒకరిని అగ్రాసనాధి పతిగా ఎన్నుకొనవచ్చును. ప్రతి సభ్యుడు ఒకే ఒక ఓటును కలిగియుండును. సమావేశమునకు హాజరున్న సభ్యులలో అత్యధిక సంఖ్యాకుల ఓటు ననుసరించి నిర్ణయము చేయబడవలెను. ఓట్లు సమానముగా వచ్చినపుడు అగ్రసనాధిపతికి కాస్టింగ్ ఓటు ఉండవలెను.

29. సర్వసభ్య సమావేశము జరుగుటకుముందు సభ్యులకు సాధారణముగ (15) రోజుల నోటీసు యివ్వబడవలెను.

సర్వసభ్య సమావేశపు నోటీసు యీ దిగువ పద్ధతులో ఏ ఒకటి ద్వారాగాని, అంతకు మించి పద్ధతులలోగాని యివ్వవచ్చు.

(i) స్థానికంగా బట్వాడా పద్ధతిలో

(ii) సర్టిఫికెట్ ఆఫ్ పోస్టింగ్ తీసుకొని పోస్టు ద్వారా

(iii) సర్క్యులేషన్ పుస్తకమును సభ్యులకు పంపిదానిలో వారి సంతకములను తీసుకొనుట ద్వారా.

బైలాలకు సవరణ అవసరమైనప్పుడు ప్రతి సభ్యునకు సకాలములో నోటీసు పంపవలెను. సదరు నోటీసులో తేదలచుకొన్న సవరణ స్వభావమును సాధ్యమైనంత స్పష్టముగా యివ్వవలెను. నోటీసు యిచ్చుటలో అవకతవకలేమైన ఉన్నప్పటికి, అంతమాత్రమున సభాకార్యకలాపములు రద్దు కానేరవు. సర్వసభ్య సమావేశము పాలకవర్గమువారి తీర్మానము ద్వారా నిర్ణయము కాబడవలెను.

30) సభ్యుడెవరైనా సంఘము నేవిధముగానైనా మోసగించిన యెడలగాని, అతని నడవడిక సంఘ సంక్షేమమునకు విరుద్ధముగా నుండి అతని తొలగింపు అవసరమని తోచినప్పుడుకాని అటువంటి సభ్యుని మహాజన సభ తొలగించవచ్చు. సభ్యుడు (1) పాలకవర్గ సభ్యులు ఆమోదించి నిర్దేశించిన జాతిపశువులను కలిగియుండుటకు నిరాకరించినప్పుడు (2) నాశిరకం పొట్టేలును ఉపయోగించుకున్నప్పుడు (3) పశువులను, గొర్రెలను సరిగాచూడనప్పుడు (4) పారిశుద్ధ్య నిబంధనలనుగాని, పాలకవర్గము యొక్క లేదా పశు సంవర్ధకశాఖ యొక్క లేదా వ్యవసాయ శాఖ యొక్క ఉత్తర్వులనుగాని ఉల్లంఘించినప్పుడు మరియు (5) బైలాలను లేక పాలకవర్గము చేసిన ఉపనిబంధనలను పాటించనప్పుడు కూడ సభ్యుని సభ్యత్వము నుండి తొలగించవచ్చు.

31 (i) మహాజనసభ సమావేశమునకు హాజరైన సభ్యులలో మూడింట రెండువంతులు ఓటువేసి తీర్మానించుట ద్వారా కూడా సభ్యుడు తొలగింపబడవచ్చు.

(ii) తన వాదనను వినిపించుకొను అవకాశమును సభ్యునకు యివ్వకుండా యే సభ్యుడూ సభ్యత్వమునుండి తొలగింపబడరాదు.

సభ్యుని తొలగించుచు మహాజనసభ చేసిన తీర్మానమును రిజిష్ట్రారు ఆమోదించిన తరువాతనే సభ్యుని తొలగించవలసియుండును. సభ్యత్వము నుండి తొలగించుచు మహాజన సభ చేసిన తీర్మానము నకలును రిజిష్ట్రారు ఆమోదించిన రూపములో సదరు సభ్యునకు అందజేయవలెను.

32. సభ్యుని నుండి, వెనుకటి సభ్యుని నుండి, చనిపోయిన సభ్యుని నుండి సంఘమునకు ముట్టవలసిన బాకీలేమైన ఉన్నయెడల వాటి తీర్మానమునకు సదరు సభ్యునికి లేక వెనకటి సభ్యునికి లేక చనిపోయిన సభ్యునికి సంఘములో నున్న షేరు ధనము, డిపాజిటు మరియు మరేయితర మొత్తమైన ఉన్న యెడల దానిని బాకీ క్రింద జమకట్టుకొను హక్కు సంఘమునకు కలదు.

## సంఘవ్యాపారము

33. గొర్రెల పెంపకము :

(i) పాలకవర్గము, పశు సంవర్ధకశాఖ వారి ఆమోదము పొందిన ఒకటికాని, అంతకు మించినవి కాని గొర్రెలను ప్రభుత్వము నుండి లేదా యితరుల నుండి, పెంపకము నిమిత్తము, కొనుగోలు చేయవచ్చు లేదా ఉచిత గ్రాంటు రూపములలో పొందుటకు సంఘ ఖర్చుమీదగాని, అన్యధాకాని దాని లేక వాటి పోషణకు ఏర్పాటు చేయుటకు;

(ii) జంతువులను పెంపకము నిమిత్తము ఎంపిక చేసి ముద్ర వేసుకొనుటకు;

(iii) సంఘ ఆధీనములో నుంచబడిన గొర్రెల మేతకు, పోషణకు తగిన అజమాయిషీ చేయుటకు;

(iv) సంఘ ఆధీనములోనున్న గొర్రెలమేతకు ఏర్పాట్లు చేయుటకు వాటిని యితర గొర్రెలతో కలపకుండా దూరంగా నుంచుటకు;

(v) ఆరు మాసములకొక సారి గొర్రెలను పరీక్షచేసి, సరిగాలేని వాటిని పరివేయుటకు;

(vi) రోగముల పాలైన వాటికి పశువైద్య సహాయము ఏర్పాటు చేయుటకు, రోగ నిరోధక చర్యలను తీసుకొనుటకు.

(vii) పశువులు పరిశుద్ధమైన పరిస్థితులలో ఉంచబడునట్లు కనిపెట్టి చూచుటకు, రోగిష్టి పశువులను వేరుగా వుంచుటకు లేదా తొలగించుటకు.

(viii) సభ్యులు ఆమోదింపబడిన పొట్టేళ్లనే కలిగి వుండునట్లు ఆ నియమమును ఉల్లంఘించకుండ చూచుటకు,

(ix) పొట్టేలు మరియు ఆడ గొర్రెల నిష్పత్తిని పాటించునట్లు చుచుటకు.

(x) సంఘ ఉద్దేశముల నిర్వహణకు అవసరమగు శాలలను, పాకలను, గిడ్డంగులను నిర్మించుకొనుటకు లేదా అద్దెకు తీసుకొనుటకు, సంఘము అధికారమును కలిగియున్నది.

34. సంఘం పొట్టేలును అందుబాటులో నుంచగలిగినప్పుడు, సంఘ సభ్యుడెవరూ తన గొర్రెలను మరే యితర పొట్టేలుతో దాటించకూడదు. పాలకవర్గముచే ఎంపిక చేయబడిన, పశుసంవర్ధకశాఖ ఆమోదం పొందిన పొట్టేలు తోనే దాటించవలెను. ఈ నిబంధనలను ఉల్లంఘించిన సభ్యుడు సంఘమునకు, ప్రతి ఉల్లంఘనకు రూ॥ 50 లకు మించని జరిమానాను చెల్లించవలసియుండును. సభ్యుని తప్పు లేకుండా, ప్రమాదవశాత్తూ జరిగిన దాట్లకు జరిమానా చెల్లించనక్కర లేదు.

35. ప్రతి సభ్యుడు తన మగజాతి గొర్రెలను సంతానోత్పత్తికి నిర్ణయింపబడిన వాటికి తప్ప పిల్లవయసులోనే బుడ్డ కొట్టించవలెను. పాలకవర్గము, పశు సంవర్ధకశాఖ వారి సలహామేరకు, సంతానోత్పత్తికి, పొట్టేళ్ల కేటాయింపును నిర్ణయించవలెను. ఈ విషయమునకు సంబంధించిన బైలాలను పాటించని సభ్యుడు, చేసిన నేరమునకు రూ॥ 100 లకు మించని జరిమానాను పాలకవర్గమువారు నిర్ణయించిన మేరకు పాత్రుడు.

36. ప్రతి సభ్యుడు, తన గొర్రెలలో ఏవైనా జబ్బు పడినా, లేక యేదైనా అంటురోగము ఆ ప్రాంతములో సంభవించినా, వెంటనే పాలకవర్గమునకు తెలియజేసి, వాటి చికిత్సకు, విస్తరణ నిరోధమునకు, లేక వేరుచేయుటకు, ఆవర్గము ఇచ్చిన సలహాలను పాటించవలెను. జబ్బు విషయమును గురించిగాని, అంటురోగ విస్తరణను గురించిగాని, పాలకవర్గమునకు తెలియజేయక పోయినప్పుడు, పాలకవర్గము చేసిన సూచనలను పాటించుటకు తిరస్కరించిన లేక తప్పిన, సభ్యుడు చేసిన నేరమునకు రూ॥ 50 లకు మించని జరిమానా

చెల్లించవలసియుండును. పాలకవర్గము సాధ్యమైనంత త్వరలో, సదరు జబ్బును గురించి లేదా అటువంటి రోగమును గురించి పశు సంవర్ధక శాఖ దృష్టికి తేవలెను.

## సమిష్టి క్రయ, విక్రయములు

37. పాలకవర్గము స్వల్పకాలిక అప్పను రూ॥ 500ల వరకు, మధ్యకాలిక అప్పను రూ॥ 2000 వరకు గొర్రెల కొనుబడి నిమిత్తము, యిద్దరు వ్యక్తుల జామీను మీద కాని, స్థిరాస్తి కొల్లేటరల్ సెక్యూరిటీ మీదకాని యివ్వవచ్చు. స్వల్ప[illegible]క, మధ్యకాలిక అప్పలు వరుసగా 6 నెలలు, మూడు సంవత్సరాల కాలంలో తీర్చివేయవలసియుండును.

పాలకవర్గము సభ్యులకు కావలసిన గొర్రెలను సమిష్టిగా కొనుటకుగాని, సభ్యుల గొర్రెలను సమిష్టిగా అమ్ముటకుకాని, అధికారముకలదు. ఆవిధముగా క్రయ విక్రయములు జరుపునప్పడు పాలకవర్గ సభ్యుల యేజెంటుగా మాత్రమే వ్యవహరించవలెను. కాని, సంఘమునే విధముగా బాధ్యురాలిని చేయకూడదు.

38. ఈ దిగువ తెల్పినవాటికి పాలకవర్గము, మహాజన సభ నిర్ణయించిన ప్రకారము రుసుమును వసూలు చేయుటకుకాని, విరాళములు ప్రోగుచేయుటకు కాని అధికారము కలిగియున్నది.

(i) ఒకటికాని, అంతకు మించిగాని గొర్రె పోతులనుకొని పోషించుటకు;

(ii) సంఘ సంరక్షణ క్రింద, తనిఖీ క్రింద గొర్రెలను దాటించుటకు;

(iii) సంఘం గొర్రెపోతులచేగాని, యిందు నిమిత్తం పాలకవర్గము ఎంపిక చేసినవారి పశువులచేగాని సర్వీసు చేయించుట;

(iv) సభ్యుల తరపున గొర్రెలను సమిష్టి క్రయ విక్రయములను చేయుటకు;

(v) సంఘ ఉద్దేశములను నెరవేర్చుటకు అవసరమని పాలకవర్గం భావించిన మరేయితర పనినైన చేయుటకు;

39) చీఫ్ ఆడిటర్ కాని, ఆయనచే యిందు నిమిత్తం అనుమతింపబడిన మరే యితర వ్యక్తిగాని, ప్రకటించిన నికర లాభములను, ఆడిటు సర్టిఫికెటు

జారీ చేయబడిన పిమ్మట యీ దిగువ విధంగా పంపిణీ చేయవలెను.

(i) సహకార సంఘముల చట్టము 1964లో నిర్దేశించిన పరిమితులకు లోబడి, ప్రతి సొసైటీ కూడా తన స్థూల వార్షిక లాభాలలో (gross profit) ఒక శాతం గాని లేక వార్షిక స్థూల ఆదాయంలో (gross income) ఒక శాతం గాని సహకార విద్యానిధికి జమ చేయుట.

(ii) ప్రతి వార్షిక సంవత్సరంలో స్థూల లాభాలలో 30 శాతం గాని లేక నిర్వహణ మూలధనంలో రెండు శాతంగాని, ఏది తక్కువయితే, ఆ మొత్తమును పాలనా సంబంధ ఆపత్కాల నిధిలో జమచేయాలి. (administrative and contingent fund) ఆ మొత్తమును ఉద్యోగుల జీత భత్యములు చెల్లించుటకు, అనుకోని విధంగా ఎదురయ్యే అత్యవసర ఖర్చులకు వినియోగించుట.

(iii) ప్రతి సహకార సంవత్సరంలో వచ్చిన నికర లాభములను ఈ క్రిందివిధంగా వినియోగించవలసి వుంటుంది.

ఎ) కనీసం 25శాతానికి తగ్గకుండా లాభమును రిజర్వుఫండులో జమచేయుట.

ఈ విధంగా జమచేయబడిన మొత్తం చెల్లించిన వాటా మూలధనంతో సమానం అయినట్లయితే (paidup share capital) రిజిస్ట్రార్ యొక్క అనుమతితో లాభములలో పదిశాతం కన్న తక్కువ మొత్తమునే రిజర్వుఫండులో జమచేయుట.

బి) లాభములలో కొంత భాగమును మొండి బాకీల రిజర్వు ఫండు క్రింద జమచేయుట (ప్రభుత్వము నిర్దేశించిన విధముగా)

సి) సభ్యుల వాటా మూలధనం ప్రకారం వారికి డివిడెండు చెల్లించవలెను. అయితే నికర లాభములలో 15 శాతానికి మించి డివిడెండు చెల్లించరాదు.

డి) సొసైటీ నిబంధనలననుసరించి సొసైటీతో సభ్యులు కొనసాగించిన వ్యాపారాన్ని బట్టి నికర లాభములలో కొంత శాతమును (15 శాతమునకు మించకుండా) సభ్యులకు రాయితీ (rebate) రూపములో చెల్లించవలెను.

ఇంకా మిగిలిన నికర లాభమును ఈ క్రింద ఉదహరించిన విధమున వినియోగించవచ్చును.

(i) సహకార సంఘముల చట్టము 1964కు లోబడి ప్రత్యేక నిధులలో జమచేయవచ్చు. సొసైటీ ఉద్యోగులకు బోనస్ చెల్లించవచ్చును. లేక సొసైటీకి సేవలందించిన సభ్యులకు పారితోషికములు ఇవ్వవచ్చును.

(ii) ధార్మిక సంస్థల చట్టము 1890లోని సెక్షన్ (2) పరిధిలోనికి వచ్చు ధార్మిక కార్యకలాపములకు గాను విరాళముగా నికరలాభములలో 10 శాతమునకు మించకుండా ఇచ్చుటకు కేటాయించవలెను. ఈ ధార్మిక కలాపములు సొసైటీ కార్యకలాపాల విస్తరణ పరిధిలోనే ఉండాలి.

40) (i) క్షేమనిధి సంఘమునకంతకు చెందినది అయివున్నది. ఇది సంఘమునకు అనుకోని నష్టములు సంభవించినప్పుడు మాత్రమే వినియోగించుట కేర్పడినది. ఇది అవిభాజ్యము. ఏ సభ్యుడు యీ మొత్తం నుండి తనకు రాలేదని, తనకు వాటా ఉన్నదని కోరుటకు హక్కులేదు. అనుకోని ఖర్చులను లేదా నష్టములను తీర్చుటకు రిజిష్ట్రారు ప్రత్యేక అనుమతితో యీ నిధి నుండి ధనమును వాడుకొనవచ్చు.

(ii) సంఘ రిజర్వు ఫండును లేదా క్షేమనిధిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార సంఘముల చట్టం. (1964 సం॥ 7వ నెంబరు చట్టము) 46వ సెక్షన్ (ఎ)(బి)(సి)(డి) క్లాజులలో ఉదహరింపబడిన పద్ధతులలో తప్ప అన్యథా పెట్టుబడిపెట్టకూడదు. రిజిష్ట్రారు అనుమతితో నిధి మొత్తమునంతను సంఘవ్యాపారములో సంఘము వినియోగించవచ్చు.

(iii) సంఘములను ఎత్తి వేయవలసి వచ్చినప్పుడు క్షేమనిధి, సాముదాయక ప్రయోజన నిధితో సహా సంఘము ఏర్పాటు చేసిన యితర నిధులు, సంఘము తీర్చవలసిన బాకీల క్రింద చెల్లించుటకు ఈ క్రింది వరుసలో, తీసుకొనుటకు లిక్విడేటరు దరఖాస్తు చేయవలెను.

ఎ) సంఘము చేసిన అప్పులు తీర్చుటకు మరియు

బి) చెల్లింపబడిన వాటాధనమును యిచ్చివేయుటకు.

సి) పైన చెప్పిన క్లాజుల ప్రకారము చెల్లింపబడిన మొత్తములు పోగా మిగిలిన నిధిని, యీ దిగువ తెలుపబడిన షరతులకు లోబడి వినియోగించవలెను

(i) మిగిలిన మొత్తములను, ఎత్తివేయబడిన సంఘ మహాజనసభ సభాముఖముగా నిర్దేశించిన యే ప్రజాహిత కార్యమునకైనా, రిజిష్ట్రారు అనుమతితో ఖర్చుచేయవలెను. అటువంటి ఉద్దేశమును నెరవేర్చుటకు. లిక్విడేటరు ధర్మకర్తల సంఘమును దేనినైనా ఏర్పాటు చేసి, దానికి అధ్యక్షుని ఎంపిక చేయవలసినదిగా మహాజనసభను కోరవలెను. అధర్మకర్తలు రిజిష్ట్రారు, దఫదఫాల కోరిన ప్రకారము, దస్తావేజు వ్రాసియివ్వవలెను. ఈ సబ్‌క్లాజు క్రింద సృష్టించబడిన దస్తావేజు 1962 భారత ధర్మాదాయ చట్ట విధులకు లోబడి యుండును.

(ii) లిక్విడేటరు, పైన చెప్పిన ధర్మాదాయమును దేనినీ ఏర్పాటుచేయనియెడల, రిజిష్ట్రారు సదరు మిగులు నిధులను, అటువంటి ఉద్దేశములల వేరొక సంఘము ఆ ప్రాంతమునకు రిజిష్టరు చేయువరకు, సదరు మిగులు ఆస్తిని ఆసొసైటీ లక్ష్యములతో సారూప్యము కలిగిన ఫెడరల్ సొసైటీకిగాని, లేక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్‌కుగాని, లేక మరేదయినా ధర్మకార్యానికి గాని (ధర్మాదాయ చట్టము, 1890లో నిర్వచింపబడిన విధముగా) రిజిష్ట్రార్ పంపకము చేయవచ్చును.

### ఇతర విషయములు

41. ఉన్న బైలాలకు సవరణకాని, మార్పుకాని, రద్దుకాని, కొత్త బైలాలను చేయుటకాని, సర్వసభ్య సమావేశము ముఖతః తప్ప జరగరాదు. సర్వసభ్య సమావేశములో అధిక సంఖ్యాకులు ఓటు వేసిన తర్వాత, రిజిష్ట్రారు ఆమోదించి, రిజిష్టరు చేసిన తరువాత కాని అమలులోనికి రాకూడదు.

42. అయితే సంఘ బైలాలకు సవరణ అవసరమని రిజిష్ట్రారు భావించిన యెడల, 1964 ఆం.ప్ర.స. సంఘముల చట్ట నిబంధనలో 11-వ నిబంధనలో చెప్పబడిన ప్రకారము బైలాలకు సవరణలను సూచించి, వాటిని రిజిష్టరు చేయవచ్చు. ఇట్లు రిజిష్ట్రారు వారు సవరణలను

సూచించి రిజిష్టరు చేసిన అబైలాలకు కూడ సంఘము చేసిన సవరణలకున్నంత ప్రభావముండును.

43. ఎ) సంఘము 1964 సంవత్సరపు సహకార సంఘముల చట్టము, చట్ట నిబంధనలు, యాబైలాలకు ప్రతులను, సంఘ కార్యాలయములో, కార్యాలయ వేళలలో ఉచితముగా తనిఖీ నిమిత్తము సిద్ధముగా వుంచవలెను.

బి) సంఘము తన భవనమును లేదా దానిలో యేభాగమును సంఘము తాను స్వయముగా కాని, వేరొకరినికాని, సంఘ పనులకు తప్ప మరేయితర కార్యములకు ఉపయోగించరాదు.

44) చట్టములోగాని, యాబైలాలలోకాని అన్వయమును గురించి సందేహము లేమైన కలిగిన యెడల, పాలకవర్గము వాటిని సహకార సంఘముల రిజిష్ట్రారుకు తెలియజేసి, ఆయన సలహామేరకు వ్యవహరించవలెను.

45) రిజిష్ట్రారు నిర్దేశించిన మేరకు సంఘము ప్రతి సంవత్సరము (ఎ) సంవత్సరములో చేసిన జమాఖర్చుల నివేదికను (బి) లాభనష్టముల నివేదికను (సి) ఆస్తి అప్పుల స్టేటుమెంటును (డి) రిజిష్ట్రారు నిర్దేశించిన యితర స్టేటుమెంట్లను తయారుచేయవలెను. ఈ నివేదిక గత మార్చి 31 తేదితో అంతమైన సంవత్సరమునకు చెందినదై యుండవలెను. సంఘము ఆడిట్ సర్టిఫికెట్‌ను, చీఫ్ ఆడిటరు నిర్దేశించిన యితర నివేదికలను ప్రచురించవలెను.

46) సంఘము, ఏ వేతనాధికారి లేక ఉద్యోగిపై తీసుకొన్న క్రమశిక్షణ చర్యతప్ప యితరత్రా వివాదమేదైనా.

ఎ) సంఘ సభ్యుల మధ్య వెనుకటి సభ్యుల మధ్య సభ్యుల ద్వారా వివాదమును లేవదీసినవారి మధ్య చనిపోయిన సభ్యుల మధ్య యేర్పడిన యెడలనూ, లేక

బి) సభ్యునికి, వెనుకటి సభ్యునికి, సభ్యుని ద్వారా లేక వెనుకటి సభ్యుని ద్వారా చనిపోయిన సభ్యుని ద్వారా, వివాదము లేవదీయు వేరొకరికి, సంఘముతో లేదా దాని పాలక వర్గముతో, అధికారితో, ఏజెంటు లేక సేవకునితో లేక,

సి) సంఘమునకు లేదా దాని పాలకవర్గమునకు మరియు దాని వెనకటి పాలకవర్గమునకు, యే ఉద్యోగికి, ఏజంటు లేక సేవకునికి లేక యే వెనుకటి ఉద్యోగికి వెనుకటి ఏజంటు లేక వెనకటి సేవకునికి లేక చనిపోయినవారి నామనిర్దేశకునికి, వారసులకు లేక న్యాయ శాస్త్రరీత్యా ప్రతినిధులకు

డి) సంఘమునకు లేక మరియు వేరొక రిజిష్టరైన సంఘమునకు వివాదము యేర్పడిన యెడల అట్టి వివాదమును రిజిష్ట్రారుకు పరిష్కారము నిమిత్తము పంపబడవలెను.

అట్టి వివాదములు పరిష్కారము నిమిత్తము తమకు అందినప్పుడు రిజిష్ట్రారు :

(i) తానే దానిని పరిష్కరించ వచ్చు లేదా

(ii) పరిష్కారము నిమిత్తము రాష్ట్ర ప్రభుత్వంచే నియమింపబడిన వేరొకరికి బదలాయించవచ్చు లేదా

(iii) పరిష్కర్తకు లేదా పరిష్కర్తలకు పరిష్కారము నిమిత్తము పంపవచ్చు.

రిజిష్ట్రారు లేక పరిష్కారము నిమిత్తము రాష్ట్ర ప్రభుత్వముచే నియమింపబడిన వ్యక్తి లేక పరిష్కర్త లేదా పరిష్కర్తలు యిచ్చిన నిర్ణయము, సహకార సంఘముల చట్టము 76వ సెక్షన్ (1)-వ సబ్ సెక్షన్‌లోని విధులకు లోబడి ఆ నిర్ణయమే తుది నిర్ణయము కావలెను. 70(1) సెక్షన్ ప్రకారము ఆ నిర్ణయము అమలుకు రిజిష్ట్రారుకు పంపవలెను.

47. సంఘమునకు చెందిన ధనము దొంగిలింపబడి లేదా మరేయితర విధముగానైనా పోయి, దానిని తిరిగి పొందుట అసాధ్యమైన యెడల, మహాజన సభ దానిని, రిజిష్ట్రారు అనుమతితో రద్దుచేసుకొనుటకు, అవకాశముండవలెను.

48. ఈ సంఘమును అనుమతింపబడిన కేంద్ర సంఘ బైలాలకు, యీ సంఘ బైలాలకు వైరుధ్యమేదైన ఉన్నయెడల కేంద్ర సంఘ బైలాలలో చెప్పబడిన విధముగానే జరగవలెను.

49. సంఘము యివ్వవలసిన మొత్తములను, కాలదోష చట్టము నిర్ణయించిన గడువు లోపల, చెల్లింపబడక పోయిన యెడల అట్టి మొత్తములు సంఘ క్షేమ నిధికి చేర్చబడవలెను.